# ఏటీఎం నగదు దొంగను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు

**- రూ.34.90 లక్షలు స్వాధీనం**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం నగదు రవాణా వాహనం నుండి నగదు అపహరణ చేసిన కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12వ తేదీన గోపనపల్లి తండా ప్రాంతంలో ఏటీఎంలకు నగదు


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

బుధవారం 25,ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10





### కార్యాలయం తలుపులు తెరిచి...

# అధికారులు గైర్హాజరు!

**- కాప్రా సర్కిల్ రెవెన్యూ విభాగం నిర్లక్ష్యంతో నిలిచిన ప్రజా సేవలు**

**- పెండింగ్ ఫైళ్లపై ఆగ్రహం**

ఏఎస్ రావు నగర్, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి )మున్సిపల్ పరిధిలోని ఎంఎంసీ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు వరుసగా రెండు--మూడు రోజులుగా గైర్హాజరుకావడంతో ప్రజా సమస్యలు పెండింగ్‌లో పేరుక ుపోతున్నాయి. వివిధ పనుల కోసం కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్న ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ముందస్తు సమాచారం లేకుండా అధికారులు సెలవులకు వెళ్లడంతో కార్యాలయ కార్యకలాపాలు స్తంభించాయి. ప్రాపర్టీ టాక్స్ చెల్లింపులు, న్యూ అసెస్మెంట్, మ్యుటేషన్ దరఖాస్తులు, ధృవపత్రాల జారీ వంటి కీలక సేవలు నిలిచిపోయిన పరిస్థితి

వివరాలు6లో..

## రూ. 67 లక్షల గంజాయి హాశీష్ ఆయిల్ పట్టిన ఎక్సైజ్ పోలీసులు

**- ఒరిస్సా టు హైదరాబాద్ కారులో లక్షల గంజాయి, హాశీష్ ఆయిల్ అక్రమ రవాణా.**

**- వైరా లో 101.2 కిలోల ఎండు గంజాయి మరియు 2.7 కిలోల హసీష్ హాషీష్ ఆయిల్ తో కారు పట్టివేత...**




### ఉదయం వినిపించిన వేదన... సాయంత్రానికి

## పరిష్కార దిశగా అడుగులు..

**- ఘట్‌కేసర్ రోడ్ సమస్యపై ప్రజల పక్షాన నిలిచిన ఎంపీ ఈటల రాజేందర్..**



ఘట్కేసర్, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) ఘట్‌కేసర్‌లో గట్టు మైసమ్మ అండర్‌పాస్ నిర్మాణ పనులు, ప్రతిపాదిత రోడ్ విస్తరణ ప్రణాళికలపై స్థానిక ప్రజలు వ్యక్తం చేసిన ఆందోళనకు స్పందిస్తూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తక్షణ చర్యలు చేపట్టారు. ఉదయం తమ సమస్యలను వివరించిన ప్రజలకు, సాయంత్రానికే ప్రత్యక్షంగా వెళ్లి పరిష్కార దిశగా హామీ ఇవ్వడం విశేషం.గట్టు మైసమ్మ అండర్‌పాస్ పనులు, రోడ్ ప్లాన్ 4లో..

## ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు

8లో..

## విద్యుత్ కంచె తగిలి బాలిక మృతి

వివరాలు5లో..



# సీఎం రేవంత్ రెడ్డి చేపట్టే అభివృద్ధి సంక్షేమం అందరికీ ఆదర్శం..!

**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీలో సోమ భావన గౌడ్ తదితరులు చేరిక**



**ఉప్పల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నాచారం ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త సోమ భావన గౌడ్, తన అనుచరులు పెద్ద సంఖ్యలో పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా నాచారంలోని వైజయంతి థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. భావన గౌడ్ ఆమె అనుచరులను పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో భీమ్ మహేంద్ర, ఫిరోజ్ ఖాన్, శేషు కుమార్, గణేష్, వినయ్, రాహుల్, రమ్య, సురేష్, శ్రీధర్, మంజుల, మాలతి, శ్రీలత, సుశీల, స్వామి, శ్రీలేఖ, రవళి, రాజు, శోభ, శివ, కళ్యాణ్, సాయి, శ్రీనాథ్, వర్షిత, లక్ష్మి, లావణ్య, మేఘన, మమత, భవ్య, యాదమ్మ,, షబానా, విజయ, ఇందిరా, సంగీత, సౌజన్య, అనూష, సంధ్య, లక్ష్మీబాయి,నాచారం డివిజన్ అధ్యక్షులులి,బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి కృష్ణారెడ్డి హెచ్ ఆర్ మోహన్ రామ్ రెడ్డి అశ్వద్ధామ రెడ్డి ఉప్పల్ బాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్ మహేష్ యాదవ్ నూతలపాటి రాజు భద్రయ్య, సత్యనారాయణ యాదవ్, బండారి రఘు, మహమ్మద్ అజ్మత్ రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి,నెమలి సునీల్ రెడ్డి,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, తుంగ తిరుపతి, శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, అశోక్, వెంకటరెడ్డి, కృష్ణ యాదవ్, రాకేష్, రవి యాదవ్, సునీల్ రెడ్డి, సాహిద్, గొల్లం నరేష్, నర్సింగ్ రావు, మహమ్మద్ కుదీస్, మహమ్మద్ అజీమ్, సంతోష్ రెడ్డి, పూర్ణచందర్రావు, కే శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ నరేష్, కొంతమంది వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్, గడ్డం శ్రీనివాస్, గౌడల్లి రాకేష్, శంకర్ గౌడ్, నరేందర్ యాదవ్, మణికంఠ, అశోక్, క్రాంతి కుమార్, సిహెచ్ బాలరాజ్, రేవంత్, అబ్రహం దిలీప్, శ్రీమంతు గౌడ్, మహమ్మద్ జాఫర్, మధు గౌడ్, జూపల్లి రాకేష్, కుమార్, యూసఫ్, మోహన్ చిన్న, ఎం.డి మునీరుద్దీన్, ప్రవీణ్ గౌడ్, ఎం.డి బాబా, ఎం.డి రషీద్, వెంకటేష్, చందు నాయక్, కిషోర్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, ఎం.డి జావిద్, ఎం,డి నజీమ్, సిరాజు, ఉమా భారతమ్మ, లీల సుజాత, రజియా సుల్తానా, పూర్ణిమ, మమత, సుస్మిత, షైనీ బేగం, నాచారం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన ప్రజా సంఘాలు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి )** చాలా సంవత్సరాల క్రితం బస్తీలు ఏర్పడి నివాసాలు ఉంటున్న ప్రభుత్వ (నోటరీ) స్థలాల్లో నిర్మించుకున్న కొత్త ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని కోరుతూ పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ పలు ప్రజా సంఘాల నాయకులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయమేనా డిమాండ్లను అధికార దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే ఇట్టి విషయంపై అసెంబ్లీలో చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. అనంతరం రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎప్పుడో ఏర్పడిన బస్తీలలో కొత్తగా నిర్మించుకున్న ఇండ్లకు కరెంటు మీటర్లను ఇవ్వకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఒక ఇంటికి ఒక్క మీటర్ తీసుకుని ఉంటే ఇప్పుడు సోదరులు విడివిడిగా నిర్మాణాలు చేసుకున్నప్పటికీ కొత్త మీటర్ అనుమతించకపోవడంతో ఒకే మీటర్ పై విద్యుత్తు ఉపయోగించుకోవడం వలన అధికంగా కరెంట్ బిల్లు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా నిషేధిత జాబితా నుండి ఎప్పుడో నిర్మాణాలు జరిగిన బస్తీలను తొలగించి నూతన మీటర్లను ఇవ్వడానికి ప్రభుత్వం, అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, స్థానిక నాయకులు కే సందీప్ కుమార్, గోపాల్ రెడ్డి, శేషు, గణపతి, ఎల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఫాగింగ్ వాహనాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** నాచారం డివిజన్లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను ఇబ్బంది పెడుతున్న సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు. నాచారం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసునూరి ప్రకాష్ రెడ్డి తన వంతు ప్రయత్నాన్ని ప్రారంభించారు. దోమల నివారణ కోసం సొంతంగా ఫాగింగ్ మిషన్ అందుబాటులోకి తెచ్చారు. ఫాగింగ్ మిషన్ వాహనాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు,పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాచారం డివిజన్లో ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దోమల నివారణకు డివిజన్ లో ప్రతి బస్తీలో మరి కాలనీలలో ఫాగింగ్ చేపట్టాలని ఉప్పల్ నియోజవర్గంకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రకాష్ రెడ్డి ని అభినందించారు ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి, కృష్ణారెడ్డి హెచ్ఆర్ మోహన్ రామ్ రెడ్డి అశ్వద్ధామ రెడ్డి వి వి రాజు రాజీ రెడ్డి ఉప్పల్ బాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్ మహేష్ యాదవ్, నూతలపాటి రాజు భద్రయ్య, సత్యనారాయణ యాదవ్, బండారి రఘు, మహమ్మద్ అజ్మత్, రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి, నెమలి సునీల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, తుంగ తిరుపతి, శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, అశోక్, కృష్ణ యాదవ్, రాకేష్, రవి యాదవ్, సునీల్ రెడ్డి, సాహిద్, గొల్లం నరేష్, నర్సింగ్ రావు, మహమ్మద్ కుదీస్, మహమ్మద్ అజీమ్, పూర్ణచందర్ రావు, కే. శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ నరేష్, వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్, గడ్డం శ్రీనివాస్, గౌడల్లి రాకేష్,



శంకర్ గౌడ్, నరేందర్ యాదవ్, మణికంఠ, క్రాంతి కుమార్, సిహెచ్ బాలరాజ్, రేవంత్, అబ్రహం దిలీప్, శ్రీమంతు గౌడ్, మహమ్మద్ జాఫర్, మధు గౌడ్, జూపల్లి రాకేష్, కుమార్, యూసఫ్, మోహన్ చిన్న, ఎం.డి మునీరుద్దీన్, ప్రవీణ్ గౌడ్, ఎం.డి బాబా, ఎం.డి రషీద్, వెంకటేష్, చందు నాయక్, కిషోర్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, ఎం.డి జావిద్, ఎం.డి నజీమ్, సిరాజు, ఉమా , భారతమ్మ, లీల , సుజాత, రజియా సుల్తానా, పూర్ణిమ, మమత, సుస్మిత, షైనీ బేగం నాచారం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చి 10న జరిగే దరువు జాతరను విజయవంతం చేయండి : మందకృష్ణ మాదిగ



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి )** సామాజిక ఉద్యమాలలో దరువు పాత్ర వెలకట్ట లేనిదని, దండోరా ఉద్యమంలో సైతం దరువు పాత్ర గొప్పదని మందకృష్ణ మాదిగ అన్నారు. దరువు కళాబృందం ఏర్పడి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా మార్చి 10న రవీంద్ర భారత హైదరాబాదులో జరిగే రథతోత్సవ వేడుకల గోడప్రతిని ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దరువు కళాబృందం వ్యవస్థాపకులు దరువు ఎల్లన్న, దరువు కళాబృందం రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న, భీమ్ డ్రమ్స్ వ్యవస్థాపకులు నలిగంటి శరత్, ఎమ్మెస్ ఎఫ్ అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, పల్లేర్ల సుధాకర్, అందే భాస్కర్,డా. దరువు శీను తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ సర్కిల్ డంపింగ్ యార్డులో పేరుకపోయినా చెత్తను వెంటనే తరలించాలి.




**కుత్బుల్లాపూర్ 24(ప్రజా జ్యోతి )** ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యేసు రత్నం.నిజాంపేట్ సర్కిల్ లో గత వారం రోజులుగా పెరుకపోయినా చెత్తను వెంటనే తరలించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కె. యేసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గత వారం రోజులుగా నిజాంపేట్ సర్కిల్ లో ఎక్కడికక్కడ చెత్త పెరుకపోయింది అని వెంటనే పెరుకపోయినా చెత్తను తరలించాలని, చెత్త పెరుకపోవడం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి అని, మలేరియా వంటి వైరల్ ఫివర్లు వస్తున్నాయి అని వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ను చెత్త లిఫ్టింగ్ చేయాలనీ కోరగా చెత్త లోఫ్టింగ్ టెండర్ గడువు ముగియడంతో అప్రూవల్ కు రాష్ట్ర ప్రభుత్వ వద్దకు వెళ్ళింది. అక్కడ నుండి రాగానే వెంటనే చెత్త లిఫ్టింగ్ మొదలు పెడతాము అని చెప్పారు అని అన్నారు. ఆలస్యం చేయడం వల్ల ప్రజల ఆరోగ్యం ఇబ్బంది పడుతుంది అని వెంటనే చెత్త తరలింపు మొదలు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరి ంచి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి )** నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 280 డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు శ్రీమతి రామోజు లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించకా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,00,000/- (రెండు లక్షల రూపాయలు ) సీఎంర్ఫ్ - లోక్ మంజూరి పత్రాలను అనంత్ చారి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లయ్య మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రాంప్టన్ లైట్స్‌తో ప్రతి స్థలం బ్రైట్ రైట్ ప్రచారంతో

**-తన లైటింగ్ ప్లేని బలోపేతం చేస్తున్న క్రాంప్టన్**

**దితన రాబోయే చిత్రంతో, ప్రతి స్థలానికి సరైన లైటింగ్‌ను ఎంచుకోవడంపై దృష్టిని చాటుతున్న క్రాంప్టన్**

**- ఆధునిక ఇళ్లలో ప్రకాశం పాత్రను మరింత బలోపేతం చేస్తుంది**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** ప్రకాశవంతమైన వెలుతురు ఎల్లప్పుడూ సరైన వెలుతురేనా? నేటి ఇళ్లలో,విశ్రాంతి తీసుకోవడం మొదలుకొని వంట చేయడం దాకా ప్రతి స్థలం ఒక్కో ప్రయోజనాన్ని అందిస్తుంది.అయినప్పటికీ, లైటింగ్‌ను మాత్రం తరచుగా ఒకే పరిమాణానికి సరిపోయేదిగా పరిగణిస్తారు.దాంతో ఇది మిరుమిట్లు గొలిపే కాంతి,సరిపోని కాంతి, సౌకర్యవంతంగా అనిపించని ప్రదేశాలకు దారితీస్తుంది.వినియోగదారుల కోసం ఈ అంతరాన్ని పరిష్కరిస్తూ, క్రాంప్టన్ తన కొత్త లైటింగ్ ప్రచారం ఎవ్రీ స్పేస్ బ్రైట్ ఠ రైట్ విత్ క్రాంప్టన్ లైట్స్‌ను ప్రారంభించింది.ఆధునిక ఇళ్లలో నిర్దిష్ట స్థలాల అవసరాలకు సరిపోయే లైటింగ్ పరిష్కారాలను ఎంచుకోవడానికి ఇది వినియోగదారులను ప్రోత్సహిస్తుంది.ఈ ప్రచారం సరళమైనదే కానీ తరచుగా విస్మరించబడే వినియోగదారు సత్యంలో పాతుకుపోయింది – ఒక్కో స్థలానికి ఒక్కో రకమైన లైటింగ్ ఉత్పత్తి అవసరం. చాలా మంది వినియోగదారులు మంచి లైటింగ్‌ను ప్రకాశంతో మాత్రమే సమానం చేస్తున్నారు. నిజానికి, సరైన లైటింగ్ అనేది స్థలం ఉద్దేశ్యానికి సరిపోయే ప్రకాశాన్ని ఎంచుకోవడం గురించి. ఈ ప్రచారంతో, క్రాంప్టన్ వినియోగదారులను ఒకే పరిమాణానికి సరిపోయే విధానాన్ని దాటి నిజంగా ప్రకాశవంతమైన ఠ సరైన లైటింగ్‌ను ఎంచుకోవాలని ప్రోత్సహిస్తుంది.ఈ సందేశాన్ని వినియోగదారుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి, క్రాంప్టన్ డిజిటల్, ఓఓహెచ్, ప్రింట్, సినిమా, ఇన్ఫ్లుయెన్సర్ భాగస్వామ్యాలు వంటి కీలక వినియోగదారుల టచ్‌పాయింట్‌లలో అధిక-ప్రభావ ప్రచార విస్తరణ ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ ప్రచారం దక్షిణ భారతదేశంలోని కీలక విమానాశ్రయాలలో లార్జ్-ఫార్మాట్ బ్రాండింగ్‌ను కూడా కలిగి ఉంటుంది.ఈ ప్రచారం క్రాంప్టన్ యొక్క సమగ్ర లైటింగ్ పోర్ట్‌ఫోలియోను ప్రముఖంగా చాటిచెబుతోంది విభిన్న ప్రదేశాలు, మారుతున్న జీవనశైలి అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఇండోర్, అవుట్‌డోర్ సొల్యూషన్ లను కవర్ చేస్తుంది.ఈ ప్రచారం గురించి క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ తన్మయ్ ప్రస్టీ మాట్లాడుతూ... వినియోగదారులు నేడు ఎలా జీవిస్తున్నారనే స్పష్టమైన అవగాహనతో క్రాంప్టన్‌లో మేం మా పని ప్రారంభిస్తాం.ఇళ్ళు ఇకపై నిశ్చల ప్రదేశాలు ఎంత మాత్రం కావు అవి కార్యాలయాలు,వినోద కేంద్రాలు,విశ్రాంతి తీసుకునే స్థలాలుగా మారాయి. అయినప్పటికీ, లైటింగ్ మాత్రం ఇప్పటికీ తరచుగా ప్రకాశం ఆధారంగా మాత్రమే ఎంపిక చేయబడుతోంది.ఈ ప్రచారం ద్వారా,మేము వినియోగదారులను ప్రకాశానికి మించి ఆలోచించాలని, ప్రతి స్థలం ఉద్దేశ్యానికి అనుగుణంగా ఉండే లైటింగ్‌ను ఎంచుకోవాలని ప్రోత్సహిస్తున్నాం. మా లైటింగ్ పోర్ట్‌ఫోలియో ఈ దృష్టిని ప్రతిబింబిస్తుంది. ఆధునిక భారతీయ ఇళ్లలో రోజువారీ సౌకర్యం, అనుభవాలను మెరుగుపరచడానికి ఆలోచనాత్మకమైన డిజైన్, అధునాతన లక్షణాలు, సహజ మైన కార్యాచరణను కలిపి అందిస్తుంది అని

## ఉదయం వినిపించిన వేదన... సాయంత్రానికి పరిష్కార దిశగా అడుగులు..

**- ఘట్‌కేసర్ రోడ్ సమస్యపై ప్రజల పక్షాన నిలిచిన ఎంపీ ఈటల రాజేందర్..**







**ఘట్కేసర్, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)** ఘట్‌కేసర్‌లో గట్టు మైసమ్మ అండర్‌పాస్ నిర్మాణ పనులు, ప్రతిపాదిత రోడ్ విస్తరణ ప్రణాళికలపై స్థానిక ప్రజలు వ్యక్తం చేసిన ఆందోళనకు స్పందిస్తూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తక్షణ చర్యలు చేపట్టారు. ఉదయం తమ సమస్యలను వివరించిన ప్రజలకు, సాయంత్రానికే ప్రత్యక్షంగా వెళ్లి పరిష్కార దిశగా హామీ ఇవ్వడం విశేషం.గట్టు మైసమ్మ అండర్‌పాస్ పనులు, రోడ్ ప్లాన్ మార్పుల కారణంగా తమ ఇళ్లు, వ్యాపారాలు ప్రభావితవవుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులను కలిసి అభ్యంతరాలు తెలియజేసినప్పటికీ స్పష్టమైన నిర్ణయం వెలువడకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఘట్‌కేసర్ ప్రాంతానికి చెందిన బాధిత కుటుంబాలు ఈరోజు ఉదయం ఎంపీ ఈటల రాజేందర్ నివాసానికి చేరుకుని తమ గోడును వినిపించాయి. రోడ్ ప్రణాళికలో మార్పులు చేసి, ప్రజలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆవేదనను శ్రద్ధగా విన్న ఎంపీ ఈటల రాజేందర్, “ప్రజలతో కలిసి నడవడం నా బాధ్యత. సాయంత్రం స్వయంగా ఘట్‌కేసర్‌కు వచ్చి పరిస్థితిని పరిశీలిస్తాను. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు అన్యాయం జరగనివ్వను” అని హామీ ఇచ్చారు.హామీ ఇచ్చినట్లుగానే సాయంత్రం ఘట్‌కేసర్‌కు చేరుకుని బాధితులతో సమావేశమై రోడ్ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. స్థానికుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని ఇంజనీరింగ్ మరియు రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపారు. ప్రజల ఇళ్లను కూల్చివేయకుండా, వ్యాపారాలకు నష్టం కలగకుండా సాధ్యమైనంత వరకు ప్రజానుకూల మార్గాన్ని ఎంచుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.“అభివృద్ధి అవసరమే కానీ, అది ప్రజల జీవనాధారాన్ని దెబ్బతీయకుండా ఉండాలి. అభివృద్ధి పేరుతో అన్యాయం జరిగే విధానాన్ని మేము సమర్థించము” అని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే ఉన్నతస్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీపీలు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గొంగల్ల బాలేష్ పాల్గొని అండర్‌పాస్ నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల పక్షాన --- ప్రజల కోసం --- ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఘట్‌కేసర్ రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి కట్టుబడి ఉన్నానని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.

## ఆపదలో అండగా నిలిచిన అత్తెలి జగన్నాథ్ రెడ్డి

**చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):**చేవెళ్లకు చెందిన మంగలి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న యువ సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి సహాయం చేసి అండగా నిలిచాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రీనివాస్‌ను పరామర్శించి చికిత్సకు ఉపయోగపడేలా నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, సమాజం బహిరంగంగా అండగా నిలవాలని పేర్కొన్నారు. శ్రీనివాస్ ఆరోగ్యం మెరుగుపడేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. అనారోగ్య సమయంలో అండగా నిలిచినందుకు కుటుంబ సభ్యులు జగన్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## సైబరాబాద్ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ సృజన ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ పరిధిలోని కాలనీ,బస్తి అభివృద్ధికి కృషి చేస్తామని,తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు




**ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ సి.ఇ. ఓ గా పదోన్నది పొందిన సందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కృష్ణయాదవ్, తెలంగాణ ప్రొహిబిషన్ ఠ ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.లక్ష్మణ్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి.జి.ఓ ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, సహ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డా.రామారావు పాల్గొని అభినందనలు తెలియజేశారు.అహర్నిశలు ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్న మీకు మరిన్ని పదోన్నతులు తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలి

**తక్కల్లపల్లితండా సర్పంచ్ రమావత్ కౌసల్య**

**బస్ స్టాప్ కోసం ఆర్టీసీ అధికారులకు వినతి అందజేత**

**పక్కగ్రామాల బస్ స్టాప్ లను ఆశ్రయించే పరిస్థితి**



**యాచారం, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** తమ గ్రామంలోని ప్రయాణికుల సౌకర్యార్థమై ఆర్టీసీ అధికారులు రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ రమావత్ కౌసల్య చెప్పారు. తక్కల్లపల్లి తండాకు చెందిన సర్పంచ్ రమావత్ కౌసల్య, ఉప సర్పంచ్ విస్లావత్ రాజు మంగళవారం ఇబ్రహీంపట్నం డిపోలో అధికారుల్ని కలిసి వినతి పత్రం అందజేశారు. తక్కల్లపల్లితండా, నక్కగుట్ట తండా, ఎర్రగొల్ల తండాల వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. తమ గ్రామంలో సుమారు 1200 మంది ప్రజల నివసిస్తున్నారని చెప్పారు. తక్కళ్లపల్లి తండా, నక్కగుట్ట తండా, ఎర్రగొల్ల తండాల నుంచి నిత్యం వందలాది మంది విద్యార్థులు ఉద్యోగులు రైతులు కూలీలు పనుల నిమిత్తమై నగరానికి వెళ్తుంటారని చెప్పారు. అయితే తమ గ్రామం గుండా వెళ్లే బస్సులు నిలపకపోవడంతో ప్రయాణి కులంతా ఇబ్బందులు పడుతున్నారని తద్వారా దూరంగా ఉన్న పక్క గ్రామాల బస్టాప్ ల వద్దకు వెళ్లి బస్సులను ఆశ్రయించాల్సి వస్తుందని చెప్పారు. ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యం అని చెబుతున్న ఇందుకు అనుగుణంగా అధికారులు పట్టించుకోని తండాల వద్ద రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని వినతిలో విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ కంచె తగిలి బాలిక మృతి



**చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** మొక్కజొన్న పొలంలో అడవి పందుల నుంచి రక్షణకు వేసిన విద్యుత్ కంచె ప్రమాదవశాత్తు తగిలి బాలిక మృతి చెందిన ఘటన చేవెళ్ల మండలం మిర్జాగూడ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం, మిర్జాగూడ గ్రామానికి చెందిన ఇబ్రహీంపల్లి యాదయ్య -- అనిత దంపతులకు కుమార్తె వర్షిణి (07), కుమారుడు రుత్విక్ (05) ఉన్నారు. పెద్దమ్మ మౌనికతో కలిసి పిల్లలు పొలం వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో పిల్లలు ముందుగా పరుగెత్తగా, అడవి పందుల నివారణ కోసం పెదనాన్న మల్లేష్ ఏర్పాటు చేసిన విద్యుత్ కంచె వీరికి తగిలింది.విద్యుత్ షాక్కు గురైన ఇద్దరు పిల్లలను పెద్దమ్మ మౌనిక పరిసర రైతుల సహాయంతో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే వర్షిణి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గాయాలైన రుత్విక్ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వర్షిణి చేవెళ్ల పట్టణంలోని నవచైతన్య ప్రైవేట్ స్కూల్లో యూకేజీ చదువుతోంది. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## వీధి కుక్కల స్వైరవిహారం.. ఆవు దూడ మృతి



**యాచారం, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** వీధి కుక్కల దాడులకు మూగ జీవి మృత్యువాత పడింది. నజ్దిక్ సింగారంలో రైతు కడారి జంగయ్య ఆవు దూడ వీధి కుక్కల దాడితో మృతి చెందింది. మృతి చెందిన ఆవు దూడను చూసి రైతు బోరున విలపించాడు. పొలంలో రోజు మాదిరిగానే సోమవారం రాత్రి ఆవులను, దూడలను కొట్టంలో ఉంచానని చెప్పారు. రాత్రంతా వీధి కుక్కలు దాడి పీక్కు తినడంతో చనిపోయిందని తన విచారాన్ని వ్యక్తం చేశారు. వీధి కుక్కల స్వైర విహారం రోజు రోజుకి ఎక్కువ అవుతుందని మరో మూగజీవాలు వీధి కుక్కలు దాడులకు గురవకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు కోరారు. వ్యవసాయంలో పశువులే తనకు ఆధారమని చెప్పారు. ఆవు దూడ మృతితో తగిన పరిహారం ఇప్పించాలని కోరారు.

## ప్రజలందరూ ప్రభుత్వ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే శ్రీగణేష్

### 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ ఓ సి అందజేత



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాలంరాయి అన్ననగర్ ప్రాంతానికి చెందిన వార్ధోళ్ళ యల్లయ్య ,సతీమణి కాలమ్మ తీవ్ర అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స అవసరమని సూచించడంతో కుటుంబ సభ్యులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను సంప్రదించారు.ఎమ్మెల్యే శ్రీగణేష్ కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి వైద్య సహాయం కోసం దరఖాస్తు చేయించగా, 2 లక్షల 50 వేల రూపాయల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు అయ్యింది.మంగళవారం పికెట్లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలమ్మ కి మంజూరైన ఎల్ ఓ సి ను ఆమె కుమారుడు పరమేష్ కి అందజేశారు. ఈ సందర్భంగా కాలమ్మ త్వరగా కోలుకుని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియెగించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నదని పేర్కొన్నారు. అవసరం లేకుండా కార్పొరేట్ హాస్పిటల్స్కు వెళ్లి అప్పులపాలు కాకుండా, మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాలని సూచించారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే మనిషికి ఆరోగ్యం

### -జిల్లా వ్యవసాయాధికారి వెంకట్రామ్ రెడ్డి



**శామీర్ పేట్, ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి)** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్రామ్ రెడ్డి అన్నారు.మంగళవారం నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పై మూడుచింతలపల్లి మున్సిపాలిటి ఉద్దెమర్రిలో రైతులకు సుస్థిర వ్యవసాయ సాగు పద్ధతులపై విస్తృత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయాధికారి వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్) లో బాగంగా సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, ప్రయోజనాలపై రైతులకు వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగాన్ని తగ్గించి,సహజ వనరులను ఉపయోగించి వ్యవసాయం చేయడం వలన నేల, ఆరోగ్యం మెరుగుపడుతుండటంతో పాటు రైతుల ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. జీవామృతం, ఘనామృతం, బీజామృతం వంటి సహజ పద్ధతులను ఉపయోగించడం ద్వార అధిక దిగుబడులు సాదించవచ్చని సూచించారు. అదే విదంగా పంటల వైవిద్యాన్ని పెంపొందించడం, అంతర పంటలు, మిశ్రమ వంటలు సాగు ద్వార ఆదాయం పెంచుకోవచ్చని చెప్పారు. సహజ వ్యవసాయం వద్దతులు పర్యావరణానికి అనుకూలంగా ఉండటంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు జిలకర లతా, పెద్దిరెడ్డి శ్రీలతా,మండల వ్యవసాయాధికారి ప్రవీన, శాస్త్రవేత్త శ్రీకృష్ణ, ఎఇ సురేష్, మాజి సర్పంచ్ దోసకాయల వెంకటేష్, బండి జగన్నాదం, రైతు సంఘం నాయకులు సంగిశెట్టి అంజనేయులు, నెల్లుట్ల అంజనేయులు, సుదాకర్ నాయక్, ఆగయ్య, రైతులు పాల్గొన్నారు.

# సిద్ధాంతం సేవా సంఘటితం ఇదే మా బలం

### పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ 2026



**ఉప్పల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** మల్కాజ్గిరి లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ -- 2026 కార్యశాల విజయవంతంగా పూర్తైందిజిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యశాలలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాజీ ఎమ్మెల్యే వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్ జిల్లా ఇన్చార్జ్ శ్రేవెళ్ల మహేందర్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ ప్రశిక్షణ యొక్క ఉద్దేశ్యం ప్రశిక్షణ నమూనా విషయ సూచిక, కార్యకర్తలకు అవసరమైన ఆలోచనా దృక్పథం, సంస్థ పట్ల నిబద్ధత, మరియు సమాజ సేవలో కార్యకర్తల బాధ్యతలు వివరించారు ఈ ప్రశిక్షణ కార్యకర్తలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు జాతీయతా భావాన్ని పెంపొందించే ఒక శక్తివంతమైన సాధనం వ్యక్తి నిర్మాణం ద్వారానే సంస్థ బలోపేతం సాధ్యమవుతుంది, సంస్థ బలోపేతం ద్వారానే దేశ నిర్మాణం సాధ్యమవుతుంది అనే పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకువెళ్లడం ప్రతి కార్యకర్త యొక్క ముఖ్య బాధ్యత. దేశభక్తి, సేవా భావం, మరియు సిద్ధాంతాల పట్ల అంకితభావంతో ప్రతి కార్యకర్త సమాజంలో మార్పుకు దారితీసే నాయకుడిగా ఎదిగి సంస్థను మరింత బలోపేతం చేసి దేశ అభివృద్ధికి తోడ్పడాలి సంఘటిత శక్తితో సిద్ధాంత బద్ధమైన సేవా స్ఫూర్తితో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షుడు మార్నెని ఫణింద్ర ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వల రమేష్ జిల్లా మహిళా నాయకురాలు మద్దెల పద్మ తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట రైల్వే స్టేషన్లో శబరిమల రైళ్లకు స్టాప్ కల్పించాలి..

### - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు అయ్యప్ప సేవార్థి ఐక్యవేదిక వినతి..



**కాప్రా, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప స్వామి భక్తులకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వ హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ మీదుగా శబరిమల కు ప్రతి రోజు నడిచే రైళ్లతో పాటు వారానికి ఒకసారి నడిచే ప్రత్యేక రైళ్లకు కూడా జమ్మికుంట స్టేషన్లో స్టాప్ కల్పించాలని వారు కోరారు. జిల్లాలో మరియు పరిసర ప్రాంతాల్లోని అయ్యప్ప భక్తులు శబరిమల యాత్రకు వెళ్లే సమయంలో సమీప రైల్వే స్టేషన్ లేక ఇబ్బందులు పడుతున్నారని, జమ్మికుంటలో స్టాప్ ఏర్పాటు చేస్తే వేలాది మంది భక్తులకు సౌలభ్యం కలుగుతుందని వివరించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. రైల్వే శాఖ అధికారులతో చర్చించి, జమ్మికుంట రైల్వే స్టేషన్లో శబరిమల రైళ్లకు స్టాప్ కల్పించే విషయంలో తన వంతు ప్రయత్నం తప్పక చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వాకిటి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి దుర్గ మహంతి మోహన రావు, కోశాధికారి వి.వి.ఆర్.ఏ. ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్క రమాదేవి, కార్యవర్గ సభ్యుడు కె. నంద పాల్ తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప భక్తుల ప్రయాణ సౌకర్యం కోసం ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఐక్యవేదిక నాయకులు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్గా యాలాల మహేశ్వర్ రెడ్డి

**చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్గా యాలాల మహేశ్వర్ రెడ్డిని నియమించారు. మంగళవారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యకర్తల సమావేశంలో, ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ఐక్యం చేస్తూ, వారి ఆత్మగౌరవం, హక్కులు మరియు సంక్షేమం కోసం కృషి చేయాలని చైర్మన్ సూచించారు.జిల్లా చైర్మన్గా నియమితులైన మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి ఉద్యమకారుల ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# చిలుకూరు గ్రామ సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజు



**మొయినాబాద్ :ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**చిలుకూరు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను తెలుసుకునేందుకు మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగురాజు ముదిరాజ్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తాగునీటి కొరత, రోడ్ల దుస్థితి, డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు, వీధి దీపాల సమస్యలు వంటి పలు అంశాలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.గ్రామస్తులు వివరించిన ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న వైస్ చైర్మన్ గరుగురాజు ముదిరాజ్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.గ్రామస్తులు కూడా తమ సమస్యలను ఓర్పుతో విన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభిస్తామని ఇచ్చిన హామీపై ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు తరచూ గ్రామాలను సందర్శించడం అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు,

# కార్యాలయం తలుపులు తెరిచి... అధికారులు గైర్హాజరు!

## - కాప్రా సర్కిల్ రెవెన్యూ విభాగం నిర్లక్ష్యంతో నిలిచిన ప్రజా సేవలు

## - పెండింగ్ ఫైళ్లపై ఆగ్రహం

**ఏఎస్ రావు నగర్, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి )**మున్సిపల్ పరిధిలోని ఎంఎంసీ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు వరుసగా రెండు--మూడు రోజులుగా గైర్హాజరుకావడంతో ప్రజా సమస్యలు పెండింగ్‌లో పేరుకుపోతున్నాయి. వివిధ పనుల కోసం కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్న ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ముందస్తు సమాచారం లేకుండా అధికారులు సెలవులకు వెళ్లడంతో కార్యాలయ కార్యకలాపాలు స్తంభించాయి. ప్రాపర్టీ టాక్స్ చెల్లింపులు, న్యూ అసెస్మెంట్, మ్యుటేషన్ దరఖాస్తులు, ధృవపత్రాల జారీ వంటి కీలక సేవలు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన ఫైళ్లూ ముందుకు కదలకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**ఫైళ్లు ముందుకు కదలట్లేదు...**

"మ్యుటేషన్ కోసం ఆన్లైన్‌లో దరఖాస్తు చేసి రోజులు గడుస్తున్నా ఎలాంటి పురోగతి లేదు. కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా స్పందన లేకపోవడం బాధాకరం" అని కమలానగర్ కాలనీకి చెందిన ఒక వాసి ఆవేదన వ్యక్తం చేశారు.మరో స్థానికుడు మాట్లాడుతూ, "అత్యవసర పనులు కూడా ఆలస్యం అవుతున్నాయి. ఇద్దరు అధికారులు వరుస సెలవుల్లో ఉన్నప్పటికీ, ప్రత్యామ్నాయంగా బాధ్యతలు అప్పగించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం" అని ఆరోపించారు.




**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎక్కడ?**

వరుస సెలవుల్లో ఉన్న అధికారుల స్థానంలో తాత్కాలికంగా మరొకరిని నియమించకపోవడం వల్ల కార్యాలయ పనితీరు దెబ్బతింటోందని ప్రజలు అంటున్నారు. సిబ్బంది ఉన్నప్పటికీ సమన్వయం లేకపోవడం వల్ల ఫైళ్లు పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయని విమర్శిస్తున్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలి..**

ప్రజా సమస్యలు పేరుకుపోకుండా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు సెలవుల్లో ఉన్న సమయంలో బాధ్యతలను మరొకరికి అప్పగించే విధానం అమలు చేయాలని వారు సూచిస్తున్నారు.ప్రజా సేవల కోసం ఏర్పాటైన కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో లేకపోతే ప్రజలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కాప్రా సర్కిల్ రెవెన్యూ విభాగంలో నెలకొన్న గందరగోళానికి ముగింపు పలకాలని స్థానికులు కోరుతున్నారు.

# అమ్రాది కలాన్ లో అంబేద్కర్ విగ్రహ ధ్వంసం ఘటనపై ఆగ్రహ జ్వాలలు

## "రెండు రోజుల్లో నిందితుల అరెస్ట్ చేయాలి... లేనిపక్షంలో జిల్లా కేంద్రం దిగ్బంధం!"

## -- అంబేద్కర్ అభిమానుల హెచ్చరిక



**మోమిన్‌పేట్. ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి)** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అమ్రాది కలాన్ గ్రామంలో ధ్వంసం చేసిన ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ దుర్ఘటనకు నిరసనగా మంగళవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలో అంబేద్కర్ అభిమానులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వేలాదిమంది పాల్గొన్న ఈ ర్యాలీ ఉద్వేగభరిత నినాదాలతో మార్మోగింది. "అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అంటే రాజ్యాంగాన్ని అవమానించడం", "నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి" అంటూ ఆగ్రహ స్వరాలు వినిపించాయి.ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ, "రెండు రోజుల్లోగా నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. లేనిపక్షంలో శుక్రవారం నాడు జిల్లా కేంద్రాన్ని పూర్తిగా దిగ్బంధం చేస్తాం. ఇది కేవలం విగ్రహ ధ్వంసం కాదు... దళిత సమాజ గౌరవంపై దాడి" అని ఘాటుగా హెచ్చరించారు.బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తలారి రాజేష్ మాట్లాడుతూ, "అమ్రాది కలాన్ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. ఆలస్యం చేస్తే ఉద్యమం మరింత ఉధృతం అవుతుంది" అని స్పష్టం చేశారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి అంబేద్కర్ అభిమానులు, యువజన సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని నియంత్రించారు.అమ్రాది కలాన్ ఘటనపై ప్రభుత్వం, పోలీసులు త్వరితగతిన చర్యలు తీసుకుంటారా? లేక ఉద్యమం జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తుందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



# గంగపుత్ర సంఘం నూతన కమిటీ మర్యాదపూర్వక భేటీ



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 24: ప్రజా జ్యోతి:** ఓల్డ్ బోయిన్ పల్లి 262వ డివిజన్ పరిధిలో గంగపుత్ర సంఘం నూతన కమిటీ సభ్యులు ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి, నూతన కమిటీ సభ్యులను పరిచ యం చేశారు.నూతన కమిటీ అధ్యక్షులుగా సుందరి శంకర్, జనరల్ సెక్రట రీగా పొడువుళ్ళ శ్రీనివాస్, ట్రెజరర్‌గా బడా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. అడ్వైజర్స్‌గా ఎంబీ దానయ్య, నారాయణ, గోపాల్, పి. దానయ్య, సంజీవ, రాములు, వెంకటేష్, విజయ్ ఉన్నారు.వైస్ ప్రెసిడెంట్లుగా సంతోష్, అశోక్, చందు, రాజు, నరసింహ, మల్లేష్, జగదీశ్వర్ సాయి, కృష్ణమూర్తి బాధ్యతలు చేపట్టగా, జాయి ంట్ సెక్రటరీలుగా బాలరాజ్, శ్రీనివాస్, నాగేష్, కిరణ్, శ్రీకాంత్, సాయి కుమార్, భరత్, శంకర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, సంఘం ఐక్యతతో ముందుకు సాగి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం ముఖ్యమంత్రిని కలిసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 24.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి పనులకు నిధుల కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళ వారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ముఖ్యంగా నియోజకవర్గంలో మహిళా భవన్, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశాన వాటికలు,బోర్ వెల్ ల నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రి ని కోరారు.స్పందించిన ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటానని,నిధుల విడుదలకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు.

# హత్య కేసు నిందితుడిని రిమాండ్ కు తరలించిన పోలీసులు



**తాండూరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కరన్ కోట్ గ్రామంలో జరిగిన హత్య కేసు నిందితుడు బైండ్ల బాలు పై కేసు నమోదు చేసిన కరన్ కోట్ పోలీసులు తాండూరు మున్సిఫ్ కోర్టు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్సై వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు పరిశీలించిన న్యాస్థానం నేరస్థుడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించలని ఆదేశించినట్లు చెప్పారు.

## "కాంగ్రెస్ అంటేనే పేదవాడి ప్రభుత్వం" -- మహేష్ కుమార్ గౌడ్





**పరిగి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ అంటేనే పేదవాడి ప్రభుత్వం అని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పేదలకు అండగా నిలబడే సంక్షేమ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన తెలిపారు.పూడూరు మండలం మీర్జాపుర్ గ్రామంలో మంగళవారం ఉదయం ఆయనతో పాటు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన ఆయన, పేదలకు పింఛన్ల వ్యవస్థను ప్రారంభించిన ఘనత కూడా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు.పేదవాడికి తినడానికి తిండి ఉండాలంటే సంవత్సరానికి వంద రోజుల పని ఉండాలని, అందుకే ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కూలీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులు, లబ్ధిదారులను అడిగి పనుల పురోగతిని తెలుసుకుని, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూడూరు మండలం పరిధిలోని స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వీధి దీపాల ఏర్పాట్లను పరిశీలించిన చైర్ పర్సన్

**-పారిశుద్ధ్య వ్యవస్థ పై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు**

**-మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజాబాల్ రెడ్డి**



**తాండూరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో వీధి దీపాల ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన రోడ్లతో పాటు వీధి దీపాలు అవసరమైన ప్రాంతాలలో తప్పనిసరిగా అమర్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్య వ్యవస్థ పైన ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

# ఓటమిని తట్టుకోలేకనే ఎమ్మెల్యే పై ఆరోపణలు

**-ప్రజలు తిరస్కరించిన ప్రజాబలం ఉందనడం సిగ్గుచేటు**

**-పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే నాయకుడు మనోహర్ రెడ్డి**

**-అందరిని రెచ్చగొట్టే నాయకుడువి నీవు**

**-తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి**




**తాండూరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :-** తాండూర్ పురపాలక సంఘం ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతించాల్సింది పోయి ఓటమిని తట్టుకోలేక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని విమర్శించడం కోసం కంకణం కట్టుకున్నావని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులను విమర్శించారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే ను కావాలని ఎన్ని విమర్శలు చేసినా ఎలాంటి ఆరోపణలు చేసిన ప్రజలు మీ పార్టీని ఛీ కొట్టారని గుర్తు చేశారు. కల్పితాలు కక్ష సాధింపులతో ఆధారాలు లేని విమర్శలు,వ్యక్తిగత ఆరోపణలు చేయడంతో ప్రజల్లో గందరగోళం సృష్టించడమే తప్ప అభివృద్ధికి ఉపయోగం ఉండదనేది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.కష్టకాలంలో కూడ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు. అది మర్చిపోయి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించే అలవాటు నీకే ఉందన్నారు.కొద్ది కాలంలోనే 100 కోట్లకు అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడం ద్వారా నీ సంపదని లక్ష్యంగా చూశావని విమర్శించారు. అప్పుడే మొదలైంది నీ పతనం అంటూ గుర్తు చేశారు. రంగులు మార్చేది నువ్వు ఊసరవెల్లి నంగనాచి మాటలు మానుకొని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయ నిబద్ధత అంటే పదవికి అనుగుణంగా మారడం కాదుసిద్ధాంతాలకు కట్టుబడి ఉండడం అనేది మర్చిపోవొద్దన్నారు.మీడియా ముందు నీ గురించి నువ్వే గొప్పలు చెప్పుకోవడం కంటే, నువ్వు మార్చిన పార్టీ రంగుల గురించి సమాధానం ఇవ్వడం మంచిదన్నారు. తాండూర్ ప్రజలు ఎవరు ఎలా ఉన్నారో, ఎవరు ఎలా మారారో బాగా గుర్తుంచుకుంటారని తెలిపారు.తాండూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్స్ ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వాలి తప్ప వ్యక్తిగత ద్వేషం,కక్ష సాదింపుల మీద శిక్షణ ఇవ్వొద్దని విమర్శించారు.ప్రతిపక్ష నాయకుడిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్మాణాత్మక సూచనలు, సలహాలు చేసి తాండూర్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.ఎలా ఓటమి చెందామనే అనేది ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం చాల బాధాకరమైన విషయం అన్నారు. లేనిపోని ఆరోపణలు చేసి మీడియాలో పేపర్లో వచ్చే కథనాలను చూసి సంబరపడి పోదాం అనుకుంటే మొదటికే మోసం పోతారని చెప్పారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, అబ్దుల్ రావుఫ్, ప్రభాకర్ గౌడ్, జుబేర్ లాల, సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# నేటి నుంచే ఇంటర్ పరీక్షలు

**-పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాల నిఘా**

**-తొందరపాటు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలి**

**-ఇంటర్మీడియట్ బోర్డ్ చీఫ్ సూపరిండెంట్ మక్బుల్**



**పెద్దేముల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి ):-** నేటి నుంచి వచ్చేనెల మార్చ్ 13 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డ్ చీఫ్ సూపర్డెంట్ మక్బుల్ వెల్లడించారు. మంగళవారం రోజు పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్ష నిర్వహణపై ఆరా తీశారు. పెద్దేముల్ మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల,కళాశాల, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బంట్వారం, కోటిపల్లి మండలాలకు చెందిన సుమారు 2వేల 649 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇట్టి పరీక్ష కేంద్రానికి ఉదయం 8:30 గంటలకు పరీక్షా హాల్లోని అనుమతిస్తారని చెప్పారు. అలాగే విద్యార్థులు ఉదయం 9.05 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తామని తెలిపారు. పరీక్షలు జరిగేలా అన్నీ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా నిరంతరం విద్యుత్ దీపాలు, సరిపడ బెంచీలు, విద్యార్థులకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రానికి చేతి గడియారంతో సహా ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్ అనుమతించబోమని తెలిపారు. పరీక్ష సెంటర్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో అమర్చిన సీసీ కెమెరాలను బోర్డు అధికారులు పర్యవేక్షణ చేసేందుకు తగిన ఏర్పాట్లు కూడ చేశామన్నారు. విద్యార్థులకు పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష గదిలోకి అనుమతిస్తామని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి, అనుమతి లేని వ్యక్తులు లోనికి రాకుండా తగు చర్యలు తీసుకున్నమని తెలిపారు.

# మూడు గ్రామాల పాఠశాలల్లో దొంగతనం

**త్రాగునీటి నల్లలు పగిడిపల్లి, జుంటుపల్లి,అగ్గనూర్ పాఠశాలలో వరుసగా చోరీలు**

**యాలాల్, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** యాలాల్ మండల పరిధిలోని పగిడిపల్లి,జుంటుపల్లి, అగ్గనూర్ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో దొంగతనాలు చోటుచేసుకున్నాయి. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన త్రాగునీటి నల్లలను గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటనలతో విద్యార్థులు ,ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు నల్లలు పగిలి ఉండటం గమనించి గ్రామ పెద్దలు,మూడు గ్రామాల్లో ఒకేసారి ఇలాంటి చోరీలు జరగడం స్థానికుల్లో ఆందోళనకు గురిచేసింది.ఇటీవల ప్రాంతంలో చిన్నచిన్న దొంగతనాలు పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యాలు దెబ్బతినడంతో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.తక్షణమే నల్లలను మరమ్మతు చేసి నీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు,తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



# బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలకు15 ఫైనాన్స్ నిధులు విడుదల

## ఎంపీడీవో సంపత్ కుమార్

**బషీరాబాద్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండలంలో 11 గ్రామపంచాయతీలకు15 ఫైనాన్స్ నిధులు విడుదల అయ్యాయని మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో బషీరాబాద్ ఎంపీడీవో సంపత్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో పలు గ్రామపంచాయతీలు నీళ్లపల్లి 2,50,000, బషీరాబాద్ ఐదు లక్షల ఇరవై మూడువేలు, ఎక్మాయి మూడు లక్షల 93000 వేలు, మంతన్ గౌడ్ 1,8,000 వేలు, కొత్లాలాపూర్ ఒక లక్ష, అల్లాపూర్ ఒక లక్ష, హాక్యా నాయక్ మూడు లక్షలు, వాల్యానాయక్ మూడు లక్షలు, కంసాన్పల్లి (బి) ఒక లక్ష 13,000, కొర్విచెడ్ 3,59,000, మైల్వార్ మూడు లక్షల 73,000 ఆ గ్రామాలకు 15 ఫైనాన్స్ నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు అభివృద్ధి, తాగునీటి సదుపాయం, డ్రైనేజ్ వ్యవస్థ, మెరుగుదల వీధి దీపాలు ఏర్పాటు వంటి పనుల కోసం ఈ నిధులను వినియోగించునట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నిధులను పారదర్శకంగా వినియోగించి ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని గ్రామ సర్పంచ్లకు కార్యదర్శులకు సూచించారు అభివృద్ధి కార్యక్రమాల అమల్లో నిర్లక్ష్యం వహించరాదని, పనులు



పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. గతంలో చేసినటువంటి పనులను ఎంబి రికార్డులను పరిశీలించి నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఇట్టి నిధులు ఎటువంటి అవకతవకలు లేకుండా పారదర్శంగా పనులు చేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి దిశగా ఈనిధులు ఉపయోగపడతాయని ఎంపీడీవో అన్నారు.

# పొరపాట్లకు తావివ్వకుండా పది పరీక్షలు సజావుగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి)**: జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. మంగళవారం ఐడీఓసి సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు, మండల విద్యాధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 69 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. మొత్తం 13,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు సరిచూసుకొని, ఒకరోజు ముందుగానే పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, ప్రతి రోజు గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, వాచ్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులను కేంద్రాల్లోకి అనుమతించరాదని ఆదేశించారు. కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్లు, ఫ్యాన్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రేణుకాదేవి, ఏసీజీఈ రామ్ రెడ్డి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు ఘన సన్మానం

## -శుభాకాంక్షలు చెప్పిన ప్రజాసంఘాల నాయకులు



**తాండూరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:-** తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి దంపతులతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ ను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం తాండూరు పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలతో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, కురువ సంఘము, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ హక్కుల పోరాట సమితి, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధుల బృందం మాట్లాడుతూ తాండూరు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ప్రతి వార్డులో ప్రజలకు నిత్యం అవసరమైన మౌలిక సౌకర్యాలలో భాగంగా త్రాగునీరు,విద్యుత్ దీపాలు, డ్రైనేజీ, మున్సిపల్ పార్కులు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గుర్తు చేశారు. అదేవిధంగా కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పట్టణ పరిశుభ్రత కోసం పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనాభా కనుగుణంగా మున్సిపల్ కార్మికుల పని భారాన్ని తగ్గించి కొత్తవారిని తీసుకోవాలని కోరారు. అదేవిదంగా మున్సిపల్ కార్మికులు మృతి చెందిన కుటుంబంలో ఆ కుటుంబంలో ఒక్కరి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎండి సాదిక్, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కే చంద్రయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు బుగ్గప్ప, ఎమ్మార్పీఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షుడు బలరాం, సిహెచ్ రవికుమార్, ఎంహెచ్పిఎస్ తాండూరు మండల నాయకులు ఎండి మగ్దుమ్, ఎండీ సమీద్దీన్, సిఐటియు తాండూరు మండల కన్వీనర్ జైపాల్, మున్సిపల్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, శ్రీకాంత్, వై రాములు, రఘుపతి, ప్రకాష్, తానేష్, ఎం ఎల్లప్ప, రాజు కురువ సంఘం అధ్యక్షుడు జై బాలప్ప, తదితరులు ఉన్నారు.



# దుర్గం చెరువు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ముగింపు కార్యక్రమం.








**మోమిన్ పేట ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఈరోజు రంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. జాతర సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. గ్రామస్తులు భక్తి భావంతో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో గ్రామానికి చేరుకొని జాతర సంబరాల్లో పాల్గొన్నారు. భక్తుల రాకతో గ్రామం సందడిగా మారి ఎక్కడ చూసినా జాతర ఉత్సాహం కనిపించింది. మహిళలు, యువకులు, చిన్నారులు సైతం జాతర కార్యక్రమాల్లో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.దేవాలయంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ కోరికలు తీర్చాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ రమేష్ పటేల్ మాట్లాడుతూ జాతర కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా జాతర కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడతాయని తెలిపారు.గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ జాతరను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. దీంతో దుర్గం చెరువు గ్రామం అంతా భక్తి, ఆనందం, ఉత్సాహంతో కళకళలాడుతోంది.

# ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్షల ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు జిల్లాలో 16,400 మం ది విద్యార్థులు హాజరుకానుండగా, వారి కోసం 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు 13,579 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 144 కేంద్రాలు సిద్ధం చేశామని చెప్పారు. ప్రశ్నపత్రాల రవాణాకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ఫర్నీచర్ తదితర కనీస సదుపాయాలు కల్పించామని, కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించామని చెప్పారు. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.